క్లుప్తంగా

కొత్త పింఛన్ల పంపిణీ

సైదాపురం: అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ల ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శంకర్‌రాజు అన్నారు. మండలంలోని చీకవోలు గ్రామ సచివాలయంలో సర్పంచ్ బట్ట వెంకటయ్య ఆధ్వర్యంలో గురువారం కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

బస్సులో వివాదంపై విచారణ

కోట: కోట బస్టాండ్ వద్ద గురువారం ఆర్టీసీ బస్సులో జరిగిన గొడవపై పోలీసులు విచారణ జరిపారు. చిట్టేడు ఐటీఐ కళాశాల విద్యార్థులు కొందరు కండక్టర్ అంకయ్యపై దురుసుగా ప్రవర్తించడంతో అతను బస్సును పోలీస్‌స్టేషన్ వద్దకు తీసుకెళ్లి ఎస్ఐ పుల్లారావుకు ఫిర్యాదు చేశాడు. దీంతో గొడవకు కారణమైన ఇద్దరు విద్యార్థులను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చి పంపించినట్లు ఎస్ఐ తెలిపారు.

నిందితులకు జైలు శిక్ష

కోట: మండలంలోని చెందోడులో 2016లో జరిగిన దాడికి సంబంధించి నిందితులకు జైలుశిక్ష విధించినట్లు ఎస్ఐ పుల్లారావు తెలిపారు. చెందోడుకు చెందిన బుసరెడ్డి సురేంద్రరెడ్డిపై అదే గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి, శశిభూషణ్‌రెడ్డి దాడికి పాల్పడినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం తీర్పు వెల్లడించిన కోట జూనియర్ సివిల్‌జడ్జి భరత్‌కమల్ నిందితులకు 3 నెలలు జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించినట్లు తెలిపారు.

సేవాభావంతో స్పందించండి

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): బాలాయపల్లి మండలంలోని నిండలి సచివాలయాన్ని గురువారం ఎంపీడీఓ డీజే వినీల్ కుమార్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సచివాలయాలకు వచ్చే ప్రజల పట్ల ఉద్యోగులు సేవాభావంతో స్పందించి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అంచనాలు సిద్ధం



కైవల్యానది పరివాహక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

సైదాపురం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుపాన్ కారణంగా దెబ్బతిన్న చెరువుగట్లు, కైవల్యా నది పరివాహక ప్రాంతాల్లోకి పొర్లు కట్టలు బాగు చేసేందుకు అంచనాలను సిద్ధం చేస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి శ్రావణ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రం సైదాపురంలోని కైవల్యానది పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. మండలంలో వాగులు, చెరువులు, నదుల వద్ద దెబ్బతిన్న ప్రాంతాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా సుమారు రూ.2 కోట్ల మేర పనులు చేసేందుకు అంచనాలను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, ఏఈలు చెన్నయ్య తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు

కోట: ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్–19 బాలుర హ్యాండ్‌బాల్ పోటీలకు కోట ఎస్సీ గురుకుల కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఎంపికై న విద్యార్థులు ప్రవీణ్, జయసూర్య, నరేష్, రాఘవేంద్రరావు, శ్రీహర్ష, గోపిచంద్, గణేష్‌కు వారం పాటు స్కూల్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. వీరు ఈ నెల 7వ తేదీ నుంచి 10 వరకు అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. పీడీ శ్రీరేష్, రమణయ్య పాల్గొన్నారు.

దివ్యాంగులకు సరుకుల వితరణ



సరుకులు అందజేస్తున్న ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రతినిధులు

గూడూరు : శ్రీకల్యాణ వీరభద్రస్వామి దేవస్థానం ఆవరణలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్‌వీల్ క్లబ్‌ల సహకారంతో 37 మంది దివ్యాంగులకు గురువారం ఫలసరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్ర మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు రోహిణి మాట్లాడుతూ దయనీయ స్థితిలో ఉన్న దివ్యాంగులకు నెలకు సరిపడా ఫలసరుకులను అందజేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ సౌజన్య దాతగా వ్యవహరించారన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు సుప్రభ, కార్యదర్శి జీవనిరెడ్డి, విష్ణువందన, శశికళ, స్నేహలతారెడ్డి, జీవనిరెడ్డి, రెడ్ సంస్థ అధ్యక్షులు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

– ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



వడ్డిపాలెంలో లబ్ధిదారుకు సంక్షేమ బావుటాను అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

ఓజిలి: ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతోనే పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఓజిలి మండలం ఆర్మేనిపాడు సచివాలయం పరిధిలోని ఆర్మేనిపాడు వడ్డిపాలెం, మొండికట్టరాజుపాళెం, కార్జీమేడు గ్రామాల్లో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికి శాలువాలతో సత్కరించి పూలమాలలతో సన్మానించారు. అనంతరం గ్రామాల్లో నాయకులతో కలసి పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. వృద్ధులతో మాట్లాడిన ఎమ్మెల్యే పింఛన్ అందుతుందా ? అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మూడేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. డ్రైనేజీ, సిమెంట్‌రోడ్డు వంటి సమస్యలను ప్రజలకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సీసీ రోడ్లకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఎంపీడీఓ రజినీకాంత్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి వలంటీర్ వ్యవస్థ ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు తలుపు తట్టి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్నా సంక్షేమ పథకాలు రాని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఆరు మాసాలకు ఒకసారి వినతులు స్వీకరించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటమడుగు రవీంద్రరాజు, కార్యదర్శులు దేశిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, పాదర్తి హరనాథ్ రెడ్డి, నాయకులు కొండూరు వెంకటసుబ్బరాజు, సుకుమార్‌రాజు, కొండూరు వామనరాజు, ముప్పాళ్ల మోహన్‌రాజు, ఉచ్చూరు హరనాథ్‌రెడ్డి, వేణురెడ్డి, సర్పంచ్‌లు మాధవీలత, పోలయ్య, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఖాదర్‌బాషా, ఈశ్వర్‌రాజు రామచంద్రరాజు, గోపాలయ్య, మధురాజు, ఆజ్మతుల్లా, తహసీల్దార్ లాజరస్, ఎంపీడీఓ రజనీకాంత్, ఏపీఎం నిర్మలమ్మ, ఏపీఓ ఉషారాణి, ఈసీ మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓజిలిలో ఎమ్మెల్యే పర్యటన..

మండల కేంద్రమైన ఓజిలి గ్రామంలో శుక్రవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ గుంటమడుగు రవీంద్ర రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయం



మాట్లాడుతున్న ఏఈఎస్ జానకిరామ్

గూడూరురూరల్ : స్వచ్ఛంద సంస్థలు క్రీడలను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఏఈఎస్ జానకిరామ్ అన్నారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని జీఎస్‌రాయల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం క్యారం బోర్డులు, చెస్ కిట్లు, షటిల్ బ్యాట్లు, బ్యాడ్మింటన్ నెట్, స్కిప్పింగ్ రోప్‌లు తదితర క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఈఎస్ జానకిరామ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. క్రీడాకారులు స్వచ్ఛంద సంస్థలు అందించిన క్రీడాసామగ్రిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సెబ్ సీఐ విజయకుమార్, ప్రగతి సేవాసంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు బండి ధనుంజయరెడ్డి, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, పాఠశాల హెచ్‌ఎం మున్వర్‌బాషా, ప్రసన్న, సంస్థ సభ్యులు వాకాటి రామ్మోహన్‌రావు, ప్రభాకర్, రాము, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

బాలినేనికి ఘన స్వాగతం



బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

నాయుడుపేటటౌన్: తిరుపతి, నెల్లూరు, వైఎస్సార్ కడప జిల్లాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ మాజీమంత్రి, బాలినేని శ్రీనివాస్ రెడ్డిని గురువారం నాయుడుపేటలో ఆ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. విజయవాడ నుంచి తిరుపతికి వెళ్తున్న బాలినేనికి నాయుడుపేట జాతీయ రహదారి కూడలి వద్ద ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దువ్వూరు బాలచంద్రరెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ నాయకులు శాలువలు కప్పి సత్కరించారు. స్వాగతం పలికిన వారిలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగ రాష్ట్ర కార్యదర్శి కళత్తూరు రామ్మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఓడూరు రమణారెడ్డి, సురేష్ రెడ్డి, బాబు తదితరులు ఉన్నారు.

క్రీడా ప్రాంగణ స్థలం సర్వే



ఏఎల్‌సీఎం క్రీడా ప్రాంగణంలో సర్వే చేస్తున్న అధికారులు

నాయుడుపేట: నాయుడుపేట మున్సిపాలిటీలో ఏఎల్‌సీఎం క్రీడా ప్రాంగణంలో సర్వేయర్ శ్రీరాములు సర్వే నిర్వహించారు. 309 సర్వే నంబర్‌లో 7.35 ఎకరాల భూమిలో ఆక్రమణలకు గురవుతున్న విషయమై చర్చి సంఘ పెద్దలు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ రాజేంద్ర ఆదేశాల మేరకు సర్వేయర్ తన సిబ్బందితో కలిసి క్రీడా ప్రాంగణంలో డ్రోన్ యంత్ర పరికరాలతో సర్వే నిర్వహించారు. సర్వేయర్ వెంట కోఆప్షన్ సభ్యులు భావన్ అనుదీప్, మాజీ కౌన్సిలర్ వరకళాచంద్, టైసన్, శ్రీకర్, సంజయ్ తదితరులు ఉన్నారు.

హెచ్‌డీఎస్ నిధులపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న పట్టాభిరామిరెడ్డి

రాపూరు: రాపూరు ప్రభుత్వ వైద్యశాల్లో ప్రభుత్వం అందిస్తున్న నిధులతో మెరుగైన వసతులకు సమకూర్చాలని హెచ్‌డీఎస్ కమిటీ సభ్యులు బత్తిన పట్టాభిరామిరెడ్డి అన్నారు. గురువారం ఆయన రాపూరు సీహెచ్‌సీలో హెడీఎస్ నిధులపై వైద్యసిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం హెడీఎస్ కింద ప్రభుత్వం రూ.4 లక్షలు మంజూరు చేసిందన్నారు. వాటిని ల్యాబ్ పరికరాలకు, బ్లడ్ స్టోరేజీకి అవసరమైన ఫ్రిజ్‌లు, ఇతర అత్యవసర పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు సరస్వతి, నర్మద, అనురాగ్, రేష్మ, సిబ్బంది పాల్గొన్నారు.

కండలేరులో 53.270 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటి కి 53.270 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడి తెలిపారు. సోమశిల జలాశయం నుంచి కండలేరు జలాశయానికి 1300 క్యూసెక్కులు, హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 2000, పిన్నెరు వాగుకు 10, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 60, లోలెవల్ స్లూయాజ్‌కు 30, హైలెవల్ స్లూయాజ్‌కు 50 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

పింఛన్ పెంపుతో ప్రతి ఇంటా పండుగ



పింఛన్ నమూనా చెక్‌ను అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, తాళ్ల జయమ్మ, కట్టా పార్వతమ్మ

పెళ్లకూరు: రాష్ట్రప్రభుత్వం పింఛన్ పెంపుతో పాటు కొత్త పింఛన్లను మంజూరు చేయడంతో ప్రతి ఇంటా సంక్రాంతి పండుగ ముందే వచ్చిందని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అర్హులైన వారికి దరఖాస్తు చేసుకున్న 21రోజుల్లో పింఛన్ మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు ప్రవర్తనతో విసిగి పోతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, వ్యవసాయ మండలి అధ్యక్షుడు లింగమనాయుడు, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

సభలకు అనుమతి తప్పనిసరి



మాట్లాడుతున్న సీఐ నాగమల్లేశ్వరావు

రాపూరు: సభలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలంటే పోలీసుల అనుమతి తీసుకోవాలని సీఐ నాగమల్లేశ్వరావు తెలిపారు. గురువారం ఆయన రాపూరులోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎవరైనా సభలు, సమావేశాలు, రోడ్డుషోలు నిర్వహించాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. అలాగే సభకు ఎంతమంది వస్తారు ? ఎవరు బాధ్యత వహిస్తారనే తదితర వివరాలను దరఖాస్తులో తెలిపితే వాటిని పరిశీలించి అవి తమ పరిధిలో ఉంటే తామే అనుమతి ఇస్తామన్నారు. ఆపైన అయితే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి అనుమతితో ఇస్తామన్నారు. ఎవరైనా పోలీసులు అనుమతి లేకుండా నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ క్రాంతికుమార్ ఉన్నారు.

ఆర్బీకేల సేవలు భేష్



కల్లిపేడు ఆర్‌బీకే కేంద్రాన్ని సందర్శిస్తున్న తమిళనాడు సీఎంఓ కార్యాలయ అధికారి భరధ్వాజ్

నాయుడుపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా కేంద్రాలు భేషుగ్గా ఉన్నాయని తమిళనాడు సీఎంఓ కార్యాలయం అధికారి భరధ్వాజ్ అన్నారు. బుధవారం నాయుడుపేట మండలం కల్లిపేడు గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన ఆయన రైతులకు అందిస్తున్న సేవల గురించి సిబ్బంది, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్బీకేల ద్వారా రైతులకు ఎరువులు, ఇన్సూరెన్స్‌లు, ఇన్‌పుట్ సబ్సిడీలు అందించడం చాలా సంతోషమన్నారు. అన్నదాతను ఆదుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. ఈ విషయమై తమిళనాడు ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. ఆయన వెంట నాయుడుపేట ఏఓలు గణేష్, కవిత, తదితరులు ఉన్నారు.

జగనన్న గోరుముద్ద తనిఖీ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, ఎంఈఓ

దక్కిలి: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ స్కూళ్లలో అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని పక్కాగా అమలు చేయాలని ఎంపీపీ గోను రాజశేఖర్ సూచించారు. మండలంలోని చాపలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆయన గురువారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రోజూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

విద్యార్థులకు వ్యాక్సిన్లు



పిల్లలకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

చిల్లకూరు : పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు వ్యాక్సిన్ వేస్తున్నట్లు వల్లిపేడు పీహెచ్‌సీ వైద్యులు ప్రసన్నరాణి తెలిపారు. గురువారం మండలంలోని ఉడతావారిపాళెం పంచాయతీ అంకులపాటూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 10–16 ఏళ్ల వయసు కలిగిన పిల్లలకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఐదో తరగతి చదివే పిల్లలకు ఏఎస్‌ఎం వరలక్ష్మి వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సబ్ రిజిస్ట్రార్ శోభమ్మ

పెళ్లకూరు: మండల పరిధిలోని బంగారం పేట గ్రామ సచివాలయంలో గురువారం నాయుడుపేట సబ్ రిజిస్ట్రార్ శోభమ్మ రిజిస్ట్రేషన్లపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం కొత్తగా చేపట్టిన ఆర్‌ఓఆర్‌ను సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఒక్కరూ ఇళ్లు, స్థలాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 2.50ఎకరాలు లోపు ఉన్న సన్నకారు రైతులకు స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఉంటుందన్నారు. అందువల్ల అగ్రిమెంట్లపై కొనుగోలు చేసుకున్న భూములు, ఇళ్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవారెడ్డి నాగేంద్రరెడ్డి, వీఆర్వో రవిచంద్ర, కార్యదర్శి యాస్మిన్ పాల్గొన్నారు.

అర్హత ఉంటే చాలు.. పథకాలు మీ చెంతకే



దక్కిలి: పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి

● ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి

వెంకటగిరి: 'అర్హత ఉంటే చాలు.. మా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మీ చెంతకే చేరుస్తున్నాం' అని ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలియజేశారు. స్థానిక పింజలవీరయ్య కల్యాణ మండపంలో గురువారం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధి దారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 156 మందికి ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేసిందని, వీటితో కలిపి మున్సిపాలిటీలోని 25 వార్డుల్లో 6061 మందికి ప్రతినెలా రూ.1.80 కోట్లకు పైగా నగదును ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. ఈ జనవరి నుంచి పింఛన్ సొమ్మును రూ.2,750కి పెంచి ఆర్థిక భరోసా కల్పించడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధుల్లేవని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కాభానుప్రియ, వైస్ చైర్మన్లు బాలయ్య, ఉమామహేశ్వరి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, న్యాయవాది కోటేశ్వరరావు, విప్ పూజారి లక్ష్మి, కౌన్సిలర్లు శేఖర్, శంకరయ్య, ప్రభావతి, కందాటి కళ్యాణి జానకిరామయ్య, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్బారావు, శ్రీనివాసులురెడ్డి, పోలేరమ్మ దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

వెంకటగిరి రూరల్‌లో..

వెంకటగిరిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం కొత్త ఏడాదిలో పింఛన్ మొత్తాన్ని రూ.2,750కి పెంచి లబ్ధిదారులకు సంక్రాంతి కానుకగా అందిస్తున్నారని ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తంబిరెడ్డి తనుజారెడ్డి అధ్యక్షతన వెంకటగిరి రూరల్ మండల పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆనం అందజేశారు. ఆయన మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో 40,884 పింఛన్లు పంపిణీ చేస్తుండగా ఈ ఏడాది మరో 1,368 పింఛన్లు కొత్తగా మంజూరు అయ్యాయని, వెంకటగిరి మండలంలో 4029 మంది పింఛన్‌దారులు ఉండగా ఈ ఏడాది మరో 120 మందికి నూతన పింఛన్‌లను మంజూరైనట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ కావాలంటే ఏళ్ల తరబడి వేచి చూసే పరిస్థితి ఉండేదన్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ వాణిరెడ్డి, ఎంపీడీఓ కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధాకర్, పెంచలయ్య, నాయకులు తంబిరెడ్డి శివారెడ్డి, వెంకటరత్నంరాజు, వీరారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దక్కిలిలో..

దక్కిలి: ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పింఛన్లు పేదల పాలిట ఆర్థిక భరోసా ఇస్తున్నాయని ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ వెలికంటి రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కె.రాజేశ్వరి, ఎంపీపీ జి.రాజశేఖర్, నాయకులు శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, వేణు నాయుడు, భాస్కర్‌నాయుడు, మల్లికార్జునరెడ్డి, మల్లికార్జున, మాధవరెడ్డి, చిరంజీవి, రాజమోహన్ నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, ప్రభాకర్‌బాబు, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ కరిముల్లా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆక్వా జోన్‌లో సభ్యులుగా చేరండి



ఆక్వా జోన్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చిల్లకూరు: ఆక్వా సాగుదారులకు ప్రభుత్వం అందించే రాయితీలు పొందేందుకు ఆక్వా జోన్లలో సభ్యులుగా చేరాలని మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్ రఘుబాబు సూచించారు. మండలంలోని ఉడతావారి పాళెం గ్రామ సచివాలయంలో గురువారం ఆక్వా సాగుదారులకు సర్పంచ్ పులి వజ్రమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆక్వా సాగు ప్రాంతాన్ని రెండు జోన్లుగా చేసి అక్కడ సాగు చేసే రైతులను గుర్తించి వారిని ఆయా జోన్‌లలో చేర్చడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను ఆయా సచివాలయాల్లో రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని, అలాగే విద్యుత్ వివరాలను కూడా నమోదు చేసుకుంటే రాయితీలు అందించడానికి వీలుంటుందని తెలిపారు. అనంతరం రొయ్యల సాగు చేసే వారి వివరాలను వీఆర్‌ఓ చదివి వినిపించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ మాణిక్యం, ఎంపీటీసీ సన్నారెడ్డి చంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు, వీఆర్‌ఓ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు



ముత్యాలమ్మ ఆలయంలో హుండీ కానుకలను లెక్కిస్తున్న అధికారులు

చిల్లకూరు : తీర ప్రాంతంలోని తూర్పుకనుపూరులోని ముత్యాలమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలను దేవదాయశాఖ అధికారులు గురువారం లెక్కించారు. అధికారులు, బ్యాంకు అధికారుల సమక్షంలో కానుకలను లెక్కించగా రూ.8,43,271 వచ్చినట్లు తెలిపారు. అనంతరం ఈఓ నవీన్‌కుమార్ మాట్లాడుతూ అమ్మవారి ఆలయంలో 80 రోజులకు గానూ హుండీల ద్వారా అమ్మవారికి సమర్పించిన కానుకలను లెక్కించామన్నారు. బంగారు వస్తువులను తిరిగి హుండీలోనే వేసి సీల్ వేసినట్లు తెలిపారు. హుండీ ద్వారా వచ్చిన కానుకలను బ్యాంకులో డిపాజిట్ చేశామన్నారు. కార్యక్రమంలో దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీలత, ఆలయ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ వేమారెడ్డి మురళీమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ జనార్దన్‌రెడ్డికి సత్కారం



జనార్దన్‌రెడ్డిని సన్మానిస్తున్న చైర్‌పర్సన్ దీపిక

నాయుడుపేటటౌన్: నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికై న తంబిరెడ్డి జనార్దన్ రెడ్డిని గురువారం స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, కౌన్సిలర్‌తో కలసి సత్కరించారు. పట్టణంలోని జువ్వలపాళెం రోడ్డు సమీపంలో ఉన్న తంబిరెడ్డి నివాసం వద్దకు వెళ్లి ఏఎంసీ చైర్మన్‌తో పాటు డైరెక్టర్‌గా నియమాకం జరిగిన అన్నమేడు గ్రామానికి చెందిన పట్టుకోట రఘుకు శాలువలు కప్పి పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ యువజన విభాగ మండల అధ్యక్షుడు కిషోర్ యాదవ్, మహిళ రాష్ట్ర కార్యదర్శి ఈదా రత్నశ్రీ, ఏఎంసీ మాజీ డైరెక్టర్లు ఎన్‌సీఆర్, రమణయ్య, కౌన్సిలర్లు షేక్ షబ్బీర్, రాయపు సరితా, షేక్ జరీనా, కన్మణి ఉన్నారు.

కట్టాకు పరామర్శ

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకట రమణారెడ్డిని గురువారం ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్యం బారిన పడిన కట్టా చికిత్స అనంతరం ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలిసి జనార్దన్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.